

భూముల రీసర్వే చేపట్టాలి
రాష్ట్రంలో భూముల రీసర్వే చేపట్టాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గజేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. 8లో▸



ఆయుష్మాన్‌భవతో మేలు
కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్‌భవ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బసంత్‌గార్గ్ సూచించారు. 8లో▸



విజేతలకు బహుమతులు
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖోఖో పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. 8లో▸

‘డబుల్’ కల.. నెరవేరే వేళ

- షాద్‌నగర్, కొత్తూరు, నందిగామలో డబుల్ బెడ్రూం ఇళ్లు సిద్ధం
- రేపు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న మంత్రి కేటీఆర్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- ఏర్పాట్లలో పార్టీ నాయకులు, అధికారులు



షాద్‌నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు

షాద్‌నగర్: ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది.. నిరుపేదల సొంతింటి కల సాకారం కానుంది. నియోజకవర్గంలోని షాద్‌నగర్, కొత్తూరు, నందిగామలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను ఈ నెల 5న (గురువారం) మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు రంగం సిద్ధమైంది. నియోజకవర్గానికి 4,800 డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. షాద్‌నగర్ మున్సిపాలిటీకి 1,700 ఇళ్లు మంజూరయ్యాయి. 2018లో మంత్రి కేటీఆర్ షాద్‌నగర్‌కు విచ్చేసినప్పుడు గుండ్లకుంట శివారులో రూ.85.68 కోట్లతో చేపట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. షాద్‌నగర్ శివారులోని గుండ్లకుంటలో 8ఎకరాల విస్తీర్ణంలో రెండు ఫేస్‌లలో ఇళ్లు నిర్మించారు. 486 ఇళ్లు ఒక ఫేస్‌లో, 439 ఇళ్లు మరో ఫేస్‌లో నిర్మించారు. సోలీపూర్‌లో 3.30 ఎకరాల స్థలంలో 405 ఇళ్లు, దూసకల్‌లో 370 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కొత్తూరులో రెండు బ్లాకుల్లో 60 ఇళ్లను నిర్మించారు. నందిగామలో 1.19 గుంటల భూమిలో నిర్మించిన 120 డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాల విషయంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకొన్నారు. ఆర్అండ్‌బీ, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ అధికారులతో ఇప్పటికే పలుమార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఇళ్ల నిర్మాణం జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పరిశీలించారు. లోటుపాట్లను తెలుసుకొని పరిష్కారమయ్యేలా.. వేగంగా పూర్తయ్యేలా చూశారు.

5న మంత్రి కేటీఆర్ షాద్‌నగర్‌కు రాక

ఈనెల 5న ఉదయం మంత్రి కేటీఆర్ హెలికాప్టర్ ద్వారా షాద్‌నగర్‌కు రానున్నారు. నందిగామ మండలం చాకలిదానిగుట్ట వద్ద హెలికాప్టర్ దిగేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తూరు, నందిగామ, షాద్‌నగర్‌లో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం షాద్‌నగర్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

కొత్తూరులో రెండు ఎకరాల్లో రూ.5కోట్లతో చేపట్టిన మున్సిపల్ కార్యాల భవనాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. నందిగామ మండల పరిధిలోని చాకలిదానిగుట్టలో నిర్మించిన పంచాయతీ భవనంతో పాటు, సీసీ రోడ్డు, షాద్‌నగర్ పాత జాతీయ రహదారిలో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్‌ను ప్రారంభించనున్నారు. దీంతో పాటు షాద్‌నగర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు పార్టీ నాయకులు, అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

అభివృద్ధికి ప్రత్యేక నిధులు



నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది. మంత్రి కేటీఆర్ సహకారంతో నిరుపేదలకు ఇళ్ల పంపిణీ చేపడుతుండడం ఆనందంగా ఉంది.
– అంజయ్య యాదవ్, ఎమ్మెల్యే, షాద్‌నగర్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు, చిత్రంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితరులు

మహిళాభ్యున్నతికి కృషి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

కేశంపేట: రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల పరిధిలోని సంగెంలో రూ.2 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లు, రూ.20 కోట్లతో చేపట్టిన కొత్తూరు– లింగధన రహదారి నిర్మాణ పనులకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. సంగెంలో ప్రసూన్ కన్‌స్ట్రక్షన్స్ యజమాని యెన్నం గోపాల్‌రెడ్డి కుమారుడు ప్రసూన్‌రెడ్డి జ్ఞాపకార్థం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పింఛన్ల మొత్తాన్ని రూ.4 వేల వరకు తీసుకెళ్లిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు పెద్ద మొత్తంలో రుణాలు అందజేస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి పాటు పడుతున్నారని కొనియాడారు. పుట్టిన బిడ్డకు కేసీఆర్ కిట్, పెళ్లి జరిపిస్తే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నారని గుర్తు చేశారు. కష్టపడే వ్యక్తి, మన సున్న నేత అంజయ్యయాదవ్‌ను మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

వినతిపత్రం అందజేత

గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్గనమోని రవీందర్‌యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు రేణుక, శ్రీలత, నవీన్‌కుమార్, తలసాని వెంకట్‌రెడ్డి, రాములు నాయక్, కృష్ణయ్య, తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

తెలంగాణ పల్లెల్లో అభివృద్ధి భేష్



వైకుంఠధామాన్ని పరిశీలిస్తున్న హిమాన్షు మిశ్రా

కడ్తాల్: తెలంగాణలోని పల్లెలు అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్ జాతీయ సలహాదారు హిమాన్షు మిశ్రా కితాబిచ్చారు. కడ్తాల్ పంచాయతీని మంగళవారం ఆయన సందర్శించారు. గ్రామంలోని పల్లెప్రకృతి వనం, వైకుంఠధామం, రైతువేదిక, డంపింగ్‌యార్డు, స్వయం సహాయక సంఘాల పనితీరు, వ్యాపార సముదాయాల నిర్వహణ, పాఠశాలల ప్రగతి, పారిశుద్ధ్య నిర్వహణ, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, సొంతంగా నిధుల సమీకరణ, ఆదాయ వ్యయాలు, ఖర్చుల తీరు తెన్నులను సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తూ, అభివృద్ధికి పాటుపడటం అభినందనీయమన్నారు. పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ), స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ) ఛేదనలో పంచాయతీ పని తీరు అద్భుతంగా ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమం తెలంగాణకు మణిహారంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో డివిజన్ పంచాయతీ అధికారి అమృత, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, కార్యదర్శి రాఘవేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్, సీసీ వసంత, వీఓలు వనిత, శైలజ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

స్టేడియం పనుల పరిశీలన



స్టేడియం పనులను పరిశీలిస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

చేవెళ్ల: మండల కేంద్రంలో కొనసాగుతున్న స్టేడియం పనులను ఎంపీ డాక్టర్ జి. రంజిత్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపయోగంగా ఉన్న ఈ స్టేడియాన్ని అందుబాటులోకి తేవాలని స్థానికులు చేసిన విజ్ఞప్తి మేరకు సొంత నిధులు రూ.50 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పనులు దాదాపు పూర్తి కావచ్చాయని, ఈ నెల 6న ప్రారంభిస్తామని తెలిపారు. స్టేడియం అందుబాటులోకి వస్తే స్థానికులకు వాకింగ్, రన్నింగ్‌ట్రాక్‌లు, వాలీబాల్, క్రికెట్ తదితర స్పోర్ట్స్ ఆడుకునేందుకు వీలుగా ఉంటుందని చెప్పారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

కల్తీ మద్యం విక్రయిస్తే కేసులు పెట్టండి

జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అనితారెడ్డి

తుర్కయంజాల్: కల్తీ మద్యం విక్రయించే వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి ఆదేశించారు. జెడ్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్థాయీ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని, ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలని, ఆర్టీసీ బస్సులు సమయ పాలన పాటించేలా చూడాలని, మండలాల్లో నిర్వహించే జనరల్ బాడీ మీటింగ్‌లకు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు. పరిశ్రమల శాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పుల సంఖ్య పెరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు వెంకట్‌రామ్ రెడ్డి, శ్రీలత, దశరథనాయక్, కో ఆప్షన్ సభ్యులు అలీ అక్బర్ ఖాన్, జెడ్పీ సీఈఓ దిలీప్ కుమార్, డిప్యూటీ సీఈఓ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వంశీచంద్‌రెడ్డితో కసిరెడ్డి భేటీ



వంశీచంద్‌రెడ్డితో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీసింగ్ తదితరులు

ఆమనగల్లు: బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ మంగళవారం ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డితో భేటీ అయ్యారు. నగరంలోని వంశీచంద్ నివాసంలో సమావేశమై పలు విషయాలపై చర్చించారు. బీఆర్ఎస్ తరఫున కల్వకుర్తి టికెట్ ఆశించి భంగపడిన కసిరెడ్డి రెండు రోజుల క్రితం అధికార పార్టీకి రాజీనామా చేసి, అదేరోజు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి కల్వకుర్తి టికెట్ ఆయనకు ఖరారైందనే ప్రచారం సాగుతోంది. ఇందులో భాగంగానే కసిరెడ్డి మర్యాదపూర్వకంగా వంశీచంద్‌ను కలిసినట్లు సమాచారం. భేటీలో పీసీసీ సభ్యులు అయిల శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ఉన్నారు.

6న ఢిల్లీలో కాంగ్రెస్‌లో చేరిక

బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన కసిరెడ్డి, బాలాజీసింగ్ ఈ నెల 6న ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. వీరివెంట నియోజకవర్గానికి చెందిన పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వెళ్లనున్నట్లు సమాచారం. వీరు ఢిల్లీ వెళ్లేందుకు సన్నాహాలు పూర్తయినట్లు తెలిసింది.

కాంగ్రెస్ విజయానికి కలిసి పనిచేస్తాం

కాంగ్రెస్ పార్టీ విజయం కోసం సమష్టిగా పనిచేస్తామని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ కాంగ్రెస్‌లో చేరడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. గాంధీభవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏ లక్ష్యాలతో ఏర్పడిందో అవి నెరవేరలేదని, సోనియాగాంధీ ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలతో ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగిస్తున్న కేసీఆర్ కుటుంబాన్ని గద్దె దింపడానికి అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, మాడ్గుల జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడురి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా తెలంగాణ

- మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



కనకమామిడి నుంచి వెంకటాపూర్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

మొయినాబాద్‌రూరల్: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందని సమాచార పౌర సంబంధాలు, భూగర్భ గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కనకమామిడి చౌరస్తా నుంచి వెంకటాపూర్ వరకు రూ.ఆరున్నర కోట్లతో చేపట్టిన రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. కనకమామిడిలో రూ.కోటితో చేపట్టిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కృషితోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి జరిగాయన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, పింఛన్‌లు, గృహలక్ష్మి వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రంజేవంతు, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, కనకమామిడి సర్పంచ్ పట్లోళ్ల జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రభావతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డీఈ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బాలాపూర్ గణేశ్ హుండీ లెక్కింపు

బడంగ్‌పేట్: బాలాపూర్ గణనాథుని హుండీని మంగళవారం లెక్కించారు. ఈ సారి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.11.77 లక్షల ఆదాయం సమకూరింది. అనంతరం బాలాపూర్ గణనాథుని ప్రతిష్ఠించినప్పటి నుంచి శోభాయాత్ర ముగించే వరకు బందోబస్తు ఏర్పాట్లు చేసిన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ సిబ్బందిని ఉత్సవ సమితి నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కాగా వచ్చే సంవత్సరం నుంచి లడ్డూను వేలం పాటలో దక్కించుకునేవారు ముందుగానే వేలం డబ్బును నిర్వాహకులకు అందజేయాలని ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి వెల్లడించారు.

బీఆర్ఎస్‌లో దళితబంధు చిచ్చు

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో నాయకుల బాహాబాహీ

ఆమనగల్లు: దళితబంధు లబ్ధిదారుల ఎంపిక అధికార పార్టీలో చిచ్చుపెట్టింది. వివిధ పథకాల లబ్ధిదారుల ఎంపిక బీఆర్ఎస్ నాయకుల మధ్య గొడవలు, దాడులకు దారి తీసింది. ఈ సంఘటన ఆమనగల్లులో చోటు చేసుకుంది. వివరాలివీ.. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో మంగళవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మార్కెట్‌యార్డు కార్యాలయంలో ఎమ్మెల్యే కూర్చుని ఉండగా అక్కడికి వచ్చిన పార్టీ మండల అధ్యక్షుడు పానుగోటి అర్జున్‌రావ్, జెడ్పీటీసీ అనురాధ భర్త పత్యానాయక్ ఒకరిపై ఒకరు దూషణలకు దిగారు. దళితబంధు పథకం లబ్ధిదారుల ఎంపికలో ఎందుకు జోక్యం చేసుకుంటున్నావని పత్యానాయక్‌ను అర్జున్‌రావ్ నిలదీశారు. మున్సిపల్ పరిధిలో దళితబంధు పథకం ఎంపిక పని చూసుకో.. గ్రామాల సంగతి నీకెందుకు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేస్తున్నాను.. లక్షలు ఖర్చు చేస్తున్నాను.. దళితబంధు పథకం లబ్ధిదారుల ఎంపికలో పేర్లు సూచిస్తే నీవెవరు అభ్యంతరం వ్యక్తం చేయడానికి అంటూ ఊగిపోయారు. ఎమ్మెల్యే సమక్షంలోనే వాగ్వాదానికి దిగారు. ఒక దశలో బాహాబాహీకి సిద్ధపడగా ఎమ్మెల్యే, పోలీసుల జోక్యంతో శాంతించారు. అనంతరం కడ్తాలలోని ఓ హోటల్‌లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఉన్న సమయంలో పత్యానాయక్ వివిధ పథకాల లబ్ధిదారుల జాబితాను అందించారు. ఇదే సమయంలో కార్యకర్త అబ్బుపై పార్టీ మున్సిపాలిటీ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వడ్డె వెంకటేశ్ చేయి చేసుకున్నారు. పలువురి జోక్యంతో గొడవ సద్దుమణిగింది. అనంతరం ఆమనగల్లులో పత్యానాయక్ క్లినిక్‌లో వడ్డె వెంకటేశ్ ఉన్న సమయంలో అబ్బు, మరికొంతమంది వచ్చి దాడికి పాల్పడ్డారు. అడ్డుకోబోయిన పత్యానాయక్‌ను నెట్టేశారు. క్లినిక్‌లో అద్దాలు, ఫర్నిచర్ స్వల్పంగా ధ్వంసమయ్యాయి. తన క్లినిక్‌పై దాడి చేసి తనపట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని పత్యానాయక్ మద్దతుదారులతో కలిసి ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ బాల్‌రాం జోక్యం చేసుకుని ఆందోళన విరమింపజేశారు. అనంతరం ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

- మంత్రి సబితారెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

తుక్కుగూడ: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం మన ఊరు–మన బడి కార్యక్రమాన్ని చేపట్టిందని విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని మంఖాల్ జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు. ఇప్పటికే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం కోసం రాగిజావను అందజేస్తున్నట్టు తెలిపారు. త్వరలో సీఎం కేసీఆర్ చేతులు మీదుగా అల్పాహార పథకం ప్రారంభం కానుందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, కమిషనర్ బి.వెంకట్రాం, డీఈఈ యాదయ్య, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్, కౌన్సిలర్లు, పాఠశాల సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రావిర్యాల స్కూలును పరిశీలించిన మంత్రి

మున్సిపల్ పరిధిలోని రావిర్యాల ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 6న అల్పాహార పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించే అవకాశం ఉందన్న నేపథ్యంలో మంగళవారం విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి స్కూలును సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు–మన బడి పనుల గురించి ఆరా తీశారు. మంత్రి వెంట విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, డీఈఓ సుశీందర్‌రావు, ఏఈఓ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ బి.వెంక్రటామ్, డీఈఈ యాదయ్య, ఏఈ కె.భార్గవ్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మయ్య తదితరులు ఉన్నారు. మరోవైపు రావిర్యాలకు సీఎం రానున్నారన్న సమాచారంతో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాట్లతోపాటు, రోడ్లకు ఆయా శాఖల అధికారులు మరమ్మతులు చేస్తున్నారు. అధికారులు, రాజకీయ నాయకుల పర్యటనలతో హడావుడి నెలకొంది.



రాష్ట్రంలో భూముల రీసర్వే చేపట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న గజేందర్‌గౌడ్

భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గజేందర్‌గౌడ్

షాబాద్: రాష్ట్రంలో భూములను రీసర్వే చేయిస్తామన్న హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన మండలస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే భూముల రీసర్వేకు ఆదేశించాలన్నారు. సాక్షాత్తు అసెంబ్లీలో సీఎం ప్రకటన చేసిన్నట్లు గుర్తు చేశారు. కమతాల ఏకీకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన రహదారుల వెంబడి భూములు కొన్ని రియాల్టర్లు ఆ వెనుక ఉన్న భూములకు చిన్న సన్న కారు రైతులు వెళ్లేందుకు వీలు లేకుండా కంచెల నిర్మాణం చేపట్టారని దీంతో రైతులకు దారులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రైతుల పక్షాన నిలబడే పార్టీకే రైతాంగం ఓట్లు వేస్తారన్నారు. రైతు రుణమాఫీ పథకంలో ఏర్పడ్డ చిక్కులను పరిష్కరిస్తున్నట్లు వ్యవసాయ అధికారి వెంకటేశం తెలిపారు. మండల పరిధిలోని మూడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల నుంచి సమాచారం సేకరించి విశ్లేషిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, పెంటయ్య, మండల అధ్యక్షుడు యాదవరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు చంద్రబాబు, వీరేశం, ఆయా గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, రైతులు తదితరులున్నారు.

ఆయుష్మాన్‌భవతో ప్రయోజనం


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న బసంత్‌గార్గ్

డాక్టర్ బసంత్‌గార్గ్

షాద్‌నగర్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్‌భవ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ హెల్త్ అథారిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ బసంత్‌గార్గ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆస్పత్రి నుంచి అన్ని రకాల వైద్యాధికారులు హాజరై ప్రజలకు కావాల్సిన వైద్య సేవలను ఉచితంగా అందించారు. రక్తపరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమానికి డాక్టర్ బసంత్‌గార్గ్ హాజరై మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం అందించే ఆయుష్మాన్‌భవ ప్రోగ్రాంలో భాగంగానే ఉచితంగా మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరు ఆయుష్మాన్‌భవ కార్డులను నమోదు చేసుకోవాలని, ఈ కార్డు ద్వారా ప్రతి సంవత్సరం రూ.5లక్షల బీమాతో వైద్య సేవలను పొందవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సేవలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. 12విభాగాలలో ప్రత్యేక వైద్యాధికారులతో వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నరేందర్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజుయాదవ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీహరి, వైద్యులు నందిత, రామకృష్ణ, మల్లిఖార్జున్, శ్రీనివాసరావు, విజయలక్ష్మి, హరికిషన్, రాఘవేందర్, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం


జోయా బేగం(ఫైల్)

పహాడీషరీఫ్: బాలిక అదృశ్యమైన ఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాదే ముస్తఫా ప్రాంతానికి చెందిన మహ్మద్ నవాజ్ కుమార్తె జోయా బేగం(14) ఈ నెల 2వ తేదీన ఉ. 6 గంటలకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా బట్టలు తీసుకొని వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం అన్ని ప్రాంతాల్లో వెతికినా ప్రయోజనం లేదు. బాలిక తల్లి అఞ్జాబేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 87126 62367 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

రెండు తలల పాము కలకలం



ఇబ్రహీంపట్నం: రెండు తలల పాము కలకలం రేపిన ఘటన ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయ క్వార్టర్స్‌లో చోటు చేసుకుంది. కార్యాలయ క్వార్టర్స్ బయట సోమవారం రాత్రి 11 గంటల సమయంలో పాము కనిపించడంతో అందులో నివాసముండే వారు ఆందోళనకు గురయ్యారు. ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి రెండు తలల పాముగా నిర్ధారించి పామును పట్టుకొని నెహ్రూ జూ పార్కు సిబ్బందికి అప్పగించారు.

యువకుడి అదృశ్యం

అత్తాపూర్: కుటుంబ సభ్యులతో గొడవపడిన ఓ యువకుడు ఇంట్లో నుంచి బయటికి వెళ్లి అదృశ్యమైన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అత్తాపూర్ నౌ నంబర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ ఆసిఫ్ ఖాన్ ఆటో డ్రైవర్‌గా పని చేసేవాడు. మంగళవారం కుటుంబసభ్యులతో గొడవపడిన సయ్యద్ ఆసిఫ్ ఖాన్ ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అతడి కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బతుకమ్మ చీరలు వచ్చేశాయ్


ఇబ్రహీంపట్నం: మండలానికి వచ్చిన బతుకమ్మ చీరలు


షాబాద్: పంచాయతీలకు చీరలు అందజేస్తున్న ఎంపీడీఓ అనురాధ

ఇబ్రహీంపట్నం: బతుకమ్మ చీరల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. మంగళవారం చీరలు మండల పరిషత్ కార్యాలయానికి చేరాయి. ఇక్కడి నుంచి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు పంపిణీ చేస్తారు. నేడు(బుధవారం) చర్లపటేల్‌గూడలో లాంఛనంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి చేతుల మీదుగా బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు మండల అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు.

యాచారంలో..

యాచారం: దసరా పండుగను పురస్కరించుకుని ప్రతి యేటా మహిళలకు పంపిణీ చేసే బతుకమ్మ చీరలు మంగళవారం మండల కేంద్రానికి వచ్చాయి. మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లోని మహిళలకు 12,500 చీరలు వచ్చినట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. త్వరలో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు.

నేటి నుంచి పంపిణీ

షాబాద్: ప్రభుత్వం బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు కానుకగా ఇస్తున్న చీరలు సిద్ధంగా ఉన్నాయని ఎంపీడీఓ అనురాధ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం నుంచి మండలంలోని 41 పంచాయతీలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రేపటి నుంచి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండలానికి 1,560 చీరలు వచ్చినట్లు చెప్పారు. తెల్లరేషన్ కార్డు ఉండి, వయసు 18 ఏళ్లు పైబడిన మహిళలకు 4న ఎమ్మెల్యే కాలె యాదయ్య పంపిణీ కార్యక్రమం ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ హన్మంత్‌రెడ్డి, ఏపీఎం నర్సింహులు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేడు చర్లపటేల్‌గూడలో..

ఇబ్రహీంపట్నం రూరల్: బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం అందజేసే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం ఎంపీపీ పీ.కృపేష్ పేర్కొన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని చర్లపటేల్ గూడలో నేడు (బుధవారం) ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఖోఖో పోటీల్లో విజేతలకు బహుమతులు


విజేత జట్లకు బహుమతులు అందిస్తున్న సర్పంచ్ తదితరులు

కందుకూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని శంకర్‌పల్లి, రాజేంద్రనగర్, షాద్‌నగర్, కడ్తాల్, ఇబ్రహీంపట్నం, శేరిలింగంపల్లి, సరూర్‌నగర్, మహేశ్వరం జోన్ల నుంచి అండర్-14, అండర్-17 బాలికలు, బాలుర విభాగాల్లో మంగళవారం ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. జిల్లాస్థాయి ఇక్కడ క్రీడలు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. అండర్-17 బాలుర విభాగంలో కడ్తాల్, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్ జోన్ జట్లు, బాలికల విభాగంలో సరూర్‌నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి జోన్ల జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. అండర్-14లో బాలుర విభాగంలో కడ్తాల్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం జోన్ జట్లు, బాలికల విభాగంలో కడ్తాల్, షాద్‌నగర్, సరూర్‌నగర్ జోన్ జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఆయా జట్లకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బాచుపల్లి ఎంపీటీసీ గుండాల సురేష్, ఎంఈఓ టి.మనోహర్, నిర్వాహకులు చెన్నకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు హన్మంత్‌రెడ్డి, శేఖర్, పీఈటీలు మల్లయ్య, బాబయ్య, ప్రిన్సిపాల్ శ్రీధర్, పీఆర్టీయూ మండల జనరల్ సెక్రటరీ నాగేందర్, సీఆర్పీ వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

LAND FOR SALE

■ రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, పులిమామిడి గ్రామంలో 2 ఎకరాల భూమి అమ్మబడును. సంప్రదించండి: Ph: 6305386308 [HA-2205]

PLOT FOR SALE

■ షాద్‌నగర్ హైవే, శ్రీశైలంహైవేలో DTCP వెంచర్లో Open Plots కలవు, అన్ని డెవలప్‌మెంట్స్‌తో @ 8000/- to 15000/- వరకు. సంప్ర : 9949695027 [H-193304]

■ మీ బడ్జెట్‌లో 126ఎకరాల DTCP అప్రూవ్డ్ 30 నెలల వాయిదా పద్ధతిలో ప్లాట్ తీసుకున్న వారికి 2 గ్రాం గోల్డ్ ఫ్రీ. బుకింగ్ అమౌంట్ 36వేలు. Ph: 6309771255 [H-793461]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788377]

BUSINESS OFFER

■ నో రిస్క్, మీ పెట్టుబడికి 2% లాభం ప్రతిరోజు పొందండి. కొత్త వ్యాపారులు పెట్టుబడిదారులకు సువర్ణావకాశం. ఏజెంట్స్ ప్రాఫిట్స్ కలవు. సంప్ర॥ సెల్: 7780321137. [W-189174]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, N Nirmala R/o. H.No.452, Flat No.201, Sri Sai Balaji Nilayam, Gayathri Nagar, Hyderabad - 500018, Changed my name to CHENNAMGARI SUJATHA [HA-36341]

■ I, Dhanamma Boda, R/o. H.No. 8-1-194, Backside Shivayalam Temple, Karmanghat, Rangareddy Andhra Pradesh -500079 Changed my name To Boda Dhanalaxmi [HA-36343]

■ I, Mulchandhani Nilam Mohanlal C/o. Mulchandhani Mohanlal R/o. Flat No.G.4 Block-F, Aparna hill Park Silver oaks, Chandanagar, Hyd, T.S.Henceforth I shall be known as Mulchandhani Neelam Mohanlal [HA-1072]

■ I, Suresh Modduri S/o. Ramulu, R/o. 8-14, Market Yard, Thirumalagiri, Suryapet, Telangana - 508223, have Changed my name to Suresh Madduri [HA-29466]

■ I, C.YADAMMA W/o. Avula Pentaiah, R/o. H#.12-1-1599 Shantinagar Lallaguda Secunderabad-17, T.S. Changed my name as AVULA LATHA (affidavit 38AA 418524 Dt: 31-08-2023) [HA-682]

■ I, Bishan Dass S/o. Mir Chand R/o H.No.149, Pragathi Enclave, Neelima Greens, Miyapur, K.V.Rangareddy, Telangana, 500049, have Changed my name to BISHAN DAS SHARMA [HA-29320]

■ I, SREENIVASULU VARSHA GADHI RAJU D/o. G.Sreenivasulu, R/o. Flat No.712, Tower 9, Kenworth Provident Homes, Bhavani Colony, Rajendranagar, Hyd-500030, T.S. Have Changed my name as "G.Varsha" for all purposes. [H-781288]

■ I, Gangula Vijayalaxmi W/o. Satyanarayan Veerabathini, R/o. B-907, Vazhraa Nirman Pushpak, Madhuranagar, Nizampet, Medchal-Malkajgiri Dist-500090, T.S., after Marriage Changed my Name to VIJAYALAXMI SATYANARAYAN VEERABATHINI (affidavit No. 33AA 422940 dt 03-10-2023). [HA-681]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-189498]

Wanted

■ రిసెప్షనిస్ట్, టెలికాలర్లు, డాటాఎంట్రీ, టైపింగ్, వీడియో ఎడిటింగ్, న్యూస్ రీడింగ్, యాంకర్లు, హెల్పర్స్ (నోస్టడి) అయాలు, డ్రైవర్లు, Age: 16-72, జీతం: 10-16K, ఫ్రీ రూం, మీల్. ఫోన్ : 9505261777 [H-788323]

■ లేడీ రిసెప్షనిస్ట్ విద్యానగర్‌లో గల ఆస్ట్రాలజీ ఆఫీసులో పనిచేయుటకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తెలిసిన వారు కావలెను. మంచి జీతం. సంప్ర: 7842386296 [HA-14800]

■ JAYA CROP SCIENCE కంపెనీ నందు CMS 50kg Bags Sales చేయుటకు, Sales Executives, కమీషన్ ఏజెంట్‌లు కావలెను ఆసక్తి గలవారు సంప్రదించండి: 7207488891 [J-1153160]

■ రామకృష్ణ హోంకేర్ సర్వీసెస్ (AP NO-1) VJA, HYD శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవ లకు వంట/ఇంటి పని, బేబీ కేర్ వర్కర్స్ కావలెను భోజనం+వసతి+జీ :15-21 వేలు ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 86397 56217, 86397 56214 [B-1068138]

■ జాబ్ గ్యారెంటీ మహిళలకు మా కంపెనీలో ఉచిత రూం+భోజనం ఇచ్చి జాబ్ ఇవ్వబడును. జీతం: 20,000/- వరకు ఏజెంట్స్ (1 మనిషికి: 5000/- కమీషన్) Ph: 7799087387 [H-793398]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

రేవంత్‌రెడ్డిని కలిసిన స్రవంతి


రేవంత్‌రెడ్డితో మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి, లక్ష్మయ్య

ఇబ్రహీంపట్నం: పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డిని మంగళవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతిచందు, మాజీ సర్పంచ్ కప్పరి లక్ష్మయ్యలు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చైర్ పర్సన్ చేరిన సంగతి తెలిసిందే.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

తలకొండపల్లి: భార్యతో గొడవపడి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఏపీలోని బాపట్లకు చెందిన వెంకటేశ్వరరావు, శివపార్వతి భార్యభర్తలు. వీరు ఐదేళ్ల క్రితం బతుకుదెరువు నిమిత్తం మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి వలస వచ్చి, భవన నిర్మాణ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 1న సాయంత్రం సమయంలో వెంకటేశ్వరావు భార్యతో గొడవపడి కోపంగా వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు.. తెలిసిన వారు, బంధువులు, స్నేహితులను విచారించినా ఫలితం కనిపించలేదు. దీంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శివపార్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్‌ఐ విష్ణువర్ధర్‌రెడ్డి తెలిపారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

పహాడీషరీఫ్: గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని బాలాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కురసం రాజేష్ దొర(23)గత కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్ సీలేరు నుంచి గంజాయి తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం బాలాపూర్ శివాజీ చౌక్ వద్ద గంజాయి విక్రయిస్తున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్‌బీనగర్‌ఎస్‌ఓటీరాజేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి పది కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని బాలాపూర్ పోలీసులకు అప్పగించారు.

న్యాయం చేయమంటే బెదిరిస్తున్నారు

శంకర్‌పల్లి పీఎస్ ఎదుట బాధితుడి నిరసన

శంకర్‌పల్లి: న్యాయం చేయమని పీఎస్‌కు వెళితే పోలీసులు దురుసుగా వ్యవహరిస్తున్నారని పరుశురాం అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు. మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశాడు. అనంతరం బాధితుడు మాట్లాడుతూ.. తాండూరుకు చెందిన తాను.. భార్య ఫిరంగి ప్రేమలత, ఇద్దరు కూతుళ్లు, కొడుకుతో కలిసి శంకర్‌పల్లిలో నివాసం ఉంటున్నట్లు తెలిపాడు. గత నెల 17న తన భార్య పిల్లలతో వెళ్లిపోయిందని, ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో శంకర్‌పల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశానని చెప్పాడు. పోలీసుల చొరవతో ఆచూకీ దొరికినా తన పిల్లలను చూపించడం లేదని, ఈ విషయంలో పోలీసులను కలిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై సీఐ వినాయకరెడ్డిని అడగ్గా.. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, భర్తతో కలిసి ఉండేందుకు ప్రేమలత నిరాకరించడంతో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించామని తెలిపారు. ఇదే విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు కూడా చెప్పామన్నారు.

టీ వీవ్స్‌లో మంత్రి కేటీఆర్

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం.10లో తెలంగాణ రాష్ట్ర హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్మించిన టీ వీవ్స్ అండ్ క్రాఫ్ట్స్ భవనాన్ని మంగళవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. పెరుగుతున్న ఆదరణకు అనుగుణంగా ఇలాంటి భవనాలు మరిన్ని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాల్క సుమన్, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అలగు వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

గాడియం స్కూల్‌లో ఐఎస్‌ఎస్‌ఓ గేమ్స్

సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని గాడియం స్కూల్ వేదికగా ఐఎస్‌ఎస్‌ఓ (ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్కూల్ ఆర్గనైజేషన్) నేషనల్ గేమ్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. గాడియం స్టేడియం స్పోర్టోపియా వేదికగా బ్యాడ్మింటన్ పోటీల ముగింపు వేడుకల్లో భాగంగా విజేతలకు మెడల్స్‌ను అందజేశారు.

స్థానికులకు ఇవ్వకపోవడం సిగ్గుచేటు

- 1,512 ఇళ్లలో స్థానికులకు 151.. స్థానికేతరులకు 1,361
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రవి

శంకర్‌పల్లి: నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను స్థానికులకే కేటాయించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శంకర్‌పల్లిలో నిర్మించిన 1,512 డబుల్ బెడ్రూం ఇళ్లలో 1,361 ఇళ్లను నగరంలోని యాకుత్‌పురా, కార్వాన్ ప్రాంతవాసులకు కేటాయించడం సరికాదన్నారు. స్థానికులకు కేవలం 151 ఇళ్లను కేటాయించడం సిగ్గుచేటన్నారు. మాయ మాటలు చెప్పి ఓట్లేయించుకున్న స్థానిక నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ఇళ్లు ఇప్పించని నాయకులకు పదవులు ఎందుకని.. వెంటనే రాజీనామా చేసి పేద ప్రజల పక్షాన నిలవాలని అన్నారు. బుధవారం నుంచి ఇళ్ల కేటాయింపుపై ధర్నా చేపడతామని ధర్నా చేపడతామని.. రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేశ్, మాజీ అధ్యక్షుడు జైరాంరెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ 'విదేశీ మద్యం' పట్టివేత



సాక్షి, సిటీబ్యూరో: విదేశీ మద్యం పేరిట కల్తీ సరుకును విక్రయిస్తున్న ముఠాను ఎక్సైజ్ అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. 46 మద్యం బాటిళ్లతో పాటు, మరో 294 వివిధ రకాల విదేశీ మద్యం బ్రాండ్‌లకు చెందిన ఖాళీ బాటిళ్లను అధికారులు జప్తు చేశారు. నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్న ముఠా సభ్యులు మహ్మద్ ఆజం, సుశాంత్ మాలిక్, సత్యసుందర్‌లను అదుపులోకి తీసుకున్నారు. అలాగే వారి నుంచి ఒక బైక్‌ను కూడా అధికారులు జప్తు చేశారు. శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయమైన సమాచారం మేరకు శేరిలింగంపల్లి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలోని అధికారులు బృందం మాదాపూర్ మెట్రోపిల్లర్ నంబర్ 1724 వద్ద బార్ అటెండర్‌గా పనిచేస్తున్న ఒడిశాకు చెందిన మహ్మద్ ఆజాం వద్ద మొదట రెండు విదేశీ బాటిళ్లను గుర్తించారు. అనంతరం అతని ఇంటి వద్ద సోదాలు చేయగా మరో 22 బాటిళ్ల మద్యం లభించింది. వీటిలో గ్లెన్ఫిడిక్, రాయల్ సెల్యూట్, క్లాస్ 21 వోడ్కా, తదితర బ్రాండ్‌లకు చెందిన బాటిళ్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అలాగే అతని వద్ద లభించిన సమాచారం ఆధారంగా కొత్తగూడకు చెందిన సుశాంత్ మాలిక్ అనే అతని స్నేహితుని వద్ద మరో 22 బాటిళ్ల మద్యం, 294 ఖాళీ బాటిళ్లు లభించాయి. ఇద్దరు కలిసి ఖాళీ విదేశీ మద్యం బాటిళ్లను, లేబుళ్లను సేకరించి వాటిలో నకిలీ, కల్తీ మద్యం నింపి తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు సత్యనారాయణ తెలిపారు. ఇలాంటి నకిలీ విక్రయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కల్తీ మద్యం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లవచ్చునని చెప్పారు. వైన్ షాపుల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని సూచించారు.

ఇక ఎన్నికల సమరమే..

డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్


లాలాపేటలో పాదయాత్రగా వెళ్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న పద్మారావుగౌడ్

లాలాపేట: 'నాకు తెలిసిన సమాచారం ప్రకారం ఈ నెల 6న ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుంది. ఇక ఎన్నికల సమరానికి సిద్ధం కావాల్సిందే'అంటూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తార్నాక డివిజన్‌లో పద్మారావు గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొన్న కార్యక్రమాలన్నీ ఎన్నికల ప్రచారాన్ని తలపించాయి. తార్నాక, లాలాపేటలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి హాజరైన పద్మారావు గౌడ్‌కు తెలంగాణ ఉద్యమ గీతాలతో, భారీ ఏర్పాట్లతో బీఆర్‌ఎస్ శ్రేణులు వెల్‌కం చెప్పాయి. తార్నాక సుదర్శన్‌రెడ్డి స్వీట్ హౌజ్ నుంచి నాగార్జున నగర్‌లోని బస్తీ దవాఖానా వరకు పాదయాత్రగా పెద్దఎత్తున కార్యకర్తలతో వెళ్లారు. బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సాగిన పర్యటన పూర్తిగా ఎన్నికల వాతావరణాన్ని తలపించింది. స్థానికులంతా ఎన్నికల ప్రచారం ప్రారంభమైందని చర్చించుకోవడం కన్పించింది.